పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చేర్యాల, జనవరి 11: పట్టణంలో పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు కోసం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం చేర్యాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ చేర్యాలలో దాదాపు 700 నుంచి 900 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మరింత వసతి చేకూరుతుందన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కరించేందుకు చేర్యాలలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్‌కుమార్, నాయకులు తాడూరు విక్రమ్, లెనిన్, రాకేశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

సోమిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రతాప్‌రెడ్డి

వర్గల్, జనవరి 11: మండలంలోని తున్కిఖల్సా గ్రామానికి చెందిన సీనియర్ నేత, మాజీ సర్పంచ్ గంగుమల్ల సోమిరెడ్డి మృతిచెందాడు. శనివారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు కటికె సంధ్యాజాని, బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు బాబుగౌడ్, నాయకులు కృష్ణ, మల్లేశ్, బాల్‌నర్సయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్

దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద భారీ సంఖ్యలో నిలిచిపోయిన వాహనాలు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 11: సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు వరుస సెలవులు రావడంతో సిద్దిపేట ప్రాంత వాసులు శనివారం వాహనాల్లో హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వస్తుండగా కొండపాక మండలం దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద సుమారు 2 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. టోల్‌ప్లాజా సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు రెండు గంటలకు పైగా శ్రమించారు.

పీడీపై చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌జీపీఏ జిల్లా అధ్యక్షుడు జాలిగామ నర్సింగరావు

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 11: కొండపాక గురుకుల పాఠశాలలో స్టడీ అవర్స్‌కు ఆలస్యంగా వచ్చారని విద్యార్థులను చితకబాదిన పీడీపై చర్యలు తీసుకోవాలని టీఆర్‌జీపీఏ (తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు జాలిగామ నర్సింగరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పీడీ అంటే పిల్లలకు ఆటలు నేర్పించాల్సింది పోయి మానవత్వం లేకుండా విద్యార్థులను చితకబాదడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఏలేశ్వరం రవీందర్, ప్రధాన కార్యదర్శి బత్తుల దయాకర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కోలేపాక భవాని, తాడెం దశరథం, చిట్యాల ఎల్లం, మల్లేశం పాల్గొన్నారు.

బెజ్జంకిలో డప్పు కళా ప్రదర్శన

బెజ్జంకిలో డప్పు కళాప్రదర్శిస్తున్న కళాకారులు

బెజ్జంకి, జనవరి 11: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం డప్పు కళా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. మండలాధ్యక్షుడు వడ్లూరి పరశురాములు మాట్లాడుతూ ఈనెల 20న జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి బాలమణిరెడ్డి దంపతులు

చేర్యాల, జనవరి 11: మండలంలోని ముస్త్యాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనం వద్ద మట్టి రోడ్డు ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా మారిందని గుర్తించిన గ్రామ ఎన్ఆర్ఐ డాక్టర్ ప్రతాప్‌రెడ్డిబాలమణిరెడ్డి దంపతులు తమ సొంత డబ్బులు రూ.2 లక్షల 50 వేలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఎన్ఆర్ఐ దంపతులు కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెడుతల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యానేరం

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

వర్గల్, జనవరి 11: బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని మండల మహిళా సమైఖ్య సంఘం కమ్యూనిటీ కో ఆర్డినేటర్ బుడిగె నర్సింహులు అన్నారు. శనివారం మండలంలోని జెబ్బాపూర్‌లో పొదుపు, విద్య, భద్రత, ఆడ పిల్లల సంరక్షణ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రూపు సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా గ్రూపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో క్రీడలకు ఆదరణ

చేర్యాల: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 11: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో క్రీడలకు ఆదరణ లభించిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మహిళా నాయకురాలు తాడెం రంజితాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో పట్టణంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలైన వారికి శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీలో పాల్గొన్నవారు అందరూ విజేతలేనని, విజయం సాధించేవారు కొందరు మాత్రమే ఉంటారన్నారు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం వల్ల మహిళల్లో పట్టుదల పెరిగి మున్ముందు మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణాకర్, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మీస పార్వతి, టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలుయాదవ్, గదరాజు చందు, జేఏసీ చైర్మన్ వకులభరణం నర్సయ్య పంతులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన బీఆర్ఎస్ సర్కారు

చేర్యాలలో కోర్టు ఏర్పాటు చేయాలనే 20 ఏండ్ల ఆకాంక్షను బీఆర్ఎస్ సర్కారు నెరవేర్చిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారు పాలనలో సెప్టెంబర్ 2023లో చేర్యాలకు నాటి సీఎం కేసీఆర్ కోర్టు మంజూరు చేసినట్లు తెలిపారు. కోర్టు మంజూరు కాగానే పట్టణంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేసేందుకు భవనం కేటాయించామన్నారు. అనంతరం కోర్టుకు కావాల్సిన వివిధ వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే కోర్టు ఏర్పాటు కోసం కావాల్సిన స్టాఫ్ తదితర వాటిని మంజూరు చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేయడంతో కోర్టు ఏర్పాటు ప్రక్రియ ఊపందుకుందన్నారు. చేర్యాలలో కోర్టు ఏర్పాటు వల్ల చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో కేసులు ఎదుర్కొంటున్న వారికి ఎంతో వసతి కలగడంతో పాటు దూరభారం తగ్గి ఆర్థికంగా కలిసివస్తుందన్నారు. కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, జనవరి 11: మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కొమురవెల్లిలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గెలిచిన వారు పొంగిపోవద్దని ఓడినవారి కుంగిపోవద్దన్నారు. ప్రస్తుత కాలంలో చాలామంది స్మార్ట్ ఫోన్‌లో గేమ్‌లు ఆడుతున్నారన్నారు. క్రీడల వల్ల క్రీడాకారులు శారీరకంగా, ధృడంగా తయారవుతారన్నారు. మండల స్థాయి టోర్నమెంట్ నిర్వహించిన బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే పల్లా అభినందించారు. ఆర్థికంగా లేనిక్రీడాకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తలారి కిషన్, సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, బుడిగె గురువయ్యగౌడ్, మాజీ సర్పంచ్‌లు పచ్చిమండ్ల స్వామి, సద్ది కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, ఏర్పుల మహేశ్, వకులాభరణం నర్సయ్య, నాగమల్ల సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ బుడిగె రమేశ్‌గౌడ్, ఎండీ.అర్షద్‌అలీ, వంశీ, గొల్లపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సిద్దిపేట జడ్పీ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎన్జీవోలు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 11: దూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మీసాగర్ ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట, జనవరి 11: జడ్పీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీఎన్జీవో సంఘం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేటలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ మినిస్టీరియల్ స్టాఫ్ క్యాలెండర్‌ను జడ్పీ సీఈవో రమేశ్, జిల్లా అధ్యక్షుడు మామిడాల రామ్మోహన్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. టీఎన్జీవో సంఘం జిల్లా సహ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, విజయభాస్కర్, జమున రాణి, ఈశ్వర్, నగేశ్, శశిధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జాలపలిలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నేత్రదానం గొప్పది

నేత్రాలు సేకరిస్తున్న వైద్యులు

సిద్దిపేట టౌన్, జనవరి 11: నేత్రదానం గొప్పదని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మరాములు అన్నారు. సిద్దిపేటకు చెందిన మంకాల అన్నపూర్ణ శనివారం ఆకస్మికంగా మృతిచెందింది. కుటుంబ సభ్యుల అనుమతితో ఆమె నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ దవాఖానకు తరలించారు.

మహా గర్జనకు తరలిరావాలి

మహాగర్జన సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

సిద్దిపేట టౌన్, జనవరి 11: కాలయాపన వద్దు.. ఎస్సీ వర్గీకరణే ముద్దు అని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాదిగ రిజర్వేషన్ తలపెట్టిన చలో హైదరాబాద్ మాదిగ మహాగర్జన సభ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగాల నియామకాలు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. మాదిగ రిజర్వేషన్ సభకు పెద్దఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజమల్లయ్య, వెంకన్న, కృష్ణ, ప్రశాంత్, రాజు, ఎల్లన్న, రమేశ్, అశోక్, మనోహర్, సాయిలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుండాలి

- హుస్నాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం

హుస్నాబాద్, జనవరి 11: మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా ఆర్థికంగా, సామాజికంగా ముందుండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని 330మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. మార్కెట్ యార్డులో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలను సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్టీసీలో 600బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని షాదీఖానాలో ఏర్పాటు చేయబోయే కుట్టుమిషన్ సెంటర్‌ను ముస్లిం మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్లు కొంకటి నళినీదేవి, గోవిందు రవి, బోజు రమారవీందర్, జనగామ రత్నమాల, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

సిద్దిపేట టౌన్: రోడ్డు భద్రత మాసోత్సవ ర్యాలీలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్, డ్రైవర్లు

సిద్దిపేట టౌన్, జనవరి 11: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డీసీఎం డ్రైవర్లకు రోడ్డ నిబంధనలపై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీసీఎంల డ్రైవర్లు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. దూర ప్రయాణంలో నిద్ర వస్తే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మానవ తప్పిదాలతోనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయాన్ని డ్రైవర్లు తెలుసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలు జరగవన్నారు. అంతకు ముందు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోపాల్‌రెడ్డి, ఏఎస్సైలు ఉమేశ్, సదాశివరావు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 11: రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా దూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో శనివారం ఏఎస్సై విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించడంతో పాటు బైక్ నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి, జనవరి 11: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు అన్నారు. మిరుదొడ్డి మండలంలోని అల్వాలలో రోడ్డు నిబంధనలు, డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దూరు(ధూళిమిట్ట): బైరాన్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

అల్వాలలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై పరశురాములు

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

రోదిస్తున్న బాధిత కుటుంబసభ్యులు

తొగుట,జనవరి 11: అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని చందాపూర్‌లో చోటుచేసుకున్నది. బాధితుడు నూనె మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం ఇంటిలోపల దేవుడిగుడి వద్ద ఉన్న దీపంతలు ప్రమాద వశాత్తు కింద పడడంతో మంటలు ఎగిసి పడి ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా కాలిబూడిదైంది. సామగ్రితో పాటు బియ్యం, 8 తులాల బంగారం, 20 తులాల వెండి గొలుసులు, రూ. 3,80,000 పూర్తిగా కాలిపోయాయి. గజ్వేల్ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పివేసింది.

వృథాగా మిషన్ భగీరథ నీరు

హుస్నాబాద్‌లోని శివాలయంలో వీధిలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

హుస్నాబాద్, జనవరి 11: హుస్నాబాద్ పట్టణంలోని శివాలయం-డిపో రోడ్డులో మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పబ్లిక్ నల్లాగా ఉన్న దీని నుంచి రెండుమూడు రోజులుగా నీరు వృథాగా పోతోంది. మున్సిపల్ సిబ్బంది, అధికారులు, వార్డు ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం గమనార్హం. ఇప్పటికైనా ట్యాప్ బిగించి నీటిని వృథా కాకుండా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నెట్‌బాల్ పోటీలకు శ్రీతేజ ఎంపిక

చేర్యాల, జనవరి 11: పట్టణానికి చెందిన బుడిగె శ్రీధర్(రిటైర్డు ఆర్మి ఉద్యోగి) కుమార్తె శ్రీతేజ జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో శ్రీతేజ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో నిర్వాహకులు ఉత్తరఖాండ్ రాష్ట్రంలో జరిగే 38వ నేషనల్ గేమ్స్ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక చేశారు. ఫిబ్రవరి 7 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి పోటీలో శ్రీతేజ పాల్గొననుంది. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

కుమ్మర శాలివాహన భవనం మంజూరు చేయాలి

మంత్రి పొన్నంకు వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతున్న కుమ్మర శాలివాహన సంఘం నాయకులు

హుస్నాబాద్, జనవరి 11: హుస్నాబాద్ పట్టణ కుమ్మర శాలివాహన సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరుతూ సంఘం నాయకులు శనివారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బెక్కంటి భీమయ్య మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో దాదాపు 100 శాలివాహన కుటుంబాలు ఉంటాయని, వీరు సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఇతర పండుగలు చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. స్థలంతో పాటు భవనం కూడా మంజూరు చేస్తే అందులో అవగాహన సమావేశాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే స్థలం కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నాంపల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఇటికాల స్వామి, సలహాదారు ఇటికాల మొండయ్య, నాయకులు శ్రీనివాస్, సతీశ్, బాలరాజు, రమేశ్, రాజయ్య, ప్రభాకర్, పోచయ్య పాల్గొన్నారు.

రథయాత్రను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మల్లిగారి యాదయ్య

చేర్యాల, జనవరి 11: ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఇస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వేల గొంతుకలు లక్ష డప్పులు మహా ప్రదర్శన రథయాత్ర ఈ నెల 13న చేర్యాలకు చేరుకుంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మల్లిగారి యాదయ్య తెలిపారు.శనివారం పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేల గొంతుకలు లక్షడప్పుల సన్నాహాక రథయాత్ర చేర్యాలకు చేరుకుంటున్న సందర్భంగా డప్పులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, పట్టణంతో పాటు చేర్యాల ప్రాంత మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి సనవాల ప్రసాద్, నాయకులు భూమిగారి రాజేందర్, గద్దల మహేందర్, మల్లిగారి నర్సింహులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, మల్లిగారి సంతోష్, భూమిగారి దామోదర్, ఎర్రమైసగల్ల గణేశ్, రామగల్ల నాగరాజు, భూమిగారి మధుకర్, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు జంగిటి భిక్షపతి, ఆరుట్ల వినిత్, కర్రోళ్ల యాదగిరి పాల్గొన్నారు.

రోడ్లపై డస్ట్, కంకర, ఇసుక కుప్పలు

చేర్యాల శ్రీనగర్ కాలనీలో ఇసుక, డస్ట్, కంకర కుప్పలు

చేర్యాల, జనవరి 11: మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులోని శ్రీనగర్ కాలనీలో రోడ్లపై పలువురు నిత్యం మట్టి, కంకర, ఇసుక కుప్పలు పోస్తుండడంతో కాలనీకి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డులో ఎక్కడ పనులు జరిగినా ఇదే ప్రదేశంలో ప్రైవేట్ వ్యక్తులు కుప్పలు పోస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. ఓవైపు దుమ్ము, మరోవైపు మట్టి, డస్ట్, ఇసుక తీసుకువచ్చే వాహనాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా కాలనీలోని రోడ్లపై కుప్పలు పోస్తుండడంతో శబ్దాలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని పలువురు కాలనీవాసులు విలేకరులకు తెలిపారు. రోడ్ల పక్కన పోసిన కుప్